తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

గురువారం

25 సెప్టెంబర్ 2025





Follow :




- డివిజన్ల పెండింగ్ పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి
- అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలి
- ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తోంది : పీఏసీ చైర్మన్
- రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

## శేరిలింగంపల్లి సర్కిల్ సమస్యలు
# సత్వర పరిష్కరించండి

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలు, పెండింగ్ పనులను సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీ శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతికి సూచించారు. ఈమెకు సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్‌తో పాటు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి బుధవారం ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ తదితర డివిజన్లలో నెలకొన్న సమస్యలు, దీర్ఘకాలిక పెండింగ్ పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేయాలని తెలిపారు. ఆయా డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని, అవసరమైతే గ్రేటర్‌నుంచి అదనపు నిధులను మంజూరు చేయించుకోవాలని ఉప కమిషనర్‌కు సూచించారు. తాను కూడా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నియోజకవర్గానికి అవసరమైన అదనపు నిధుల మంజూరు విషయంలో ప్రత్యేక చొరవను చూపిస్తానని భరోసా ఇచ్చారు. అభివృద్ధి పనుల విషయంలో తాత్సారం వద్దని, ప్రజలు ఇబ్బంది పడుతుంటే అధికారులుగా మీరు, పాలకులుగా మేము చూస్తూ కూర్చోవడం సరికాదని, ప్రభుత్వం పని చేస్తున్నదే ప్రజల సంక్షేమం కోసమని అరికెపూడి పునరుద్ఘాటించారు.

రోడ్ల మరమ్మత్తులు, రక్షిత మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు, చెరువుల సుందరీకరణ, శానిటేషన్ విభాగాలపై ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి నియోజకవర్గ అభివృద్ధికి కలిసి ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆయన ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగం డిప్యూటీ సిటీ ప్లానర్ మెహరా, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్‌లో పది సైబర్ కేసుల నమోదు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** ఈనెల 17 నుండి 23వ తేదీ వరకు వారం రోజులపాటు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్లో మొత్తం పది సైబర్ కేసులు గుర్తించి నమోదు చేయడం జరిగిందని సైబర్ క్రైమ్స్ డిసిపి తెలియజేశారు. ఈ మేరకు బుధవారం వెల్లడించిన వివరాల ప్రకారం... ఆన్లైన్ ట్రేడింగ్ విధానంలో మొత్తం ఆరు కేసులు నమోదు కాగా 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఒక డిజిటల్ అరెస్ట్ కేసు విషయంలో ఓ వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని, అన్యామాస్య మోసం కేసులో మరో వ్యక్తిని, ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని, పార్ట్ టైం జాబ్ పెట్టిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన మరో వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని డిసిపి వెల్లడించారు. 10 కేసులకు గాను మొత్తం 13 మందిని అరెస్టు చేయగా వారి వద్ద నుండి 13 మొబైల్ ఫోన్లు, 14 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకుని కేసును దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. 113 కేసులలో మొత్తం 370 సందర్భాలలో రిఫండ్ ఆర్డర్లను పొందగలిగారని, వాటి విలువ కోటి 69 లక్షల 61 వేయి 276 రూపాయలుగా డిసిపి తేల్చారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో డబ్బులు సంపాదించాలన్న దురాశతో గుర్తుతెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలను అస్సలు ఇవ్వ కూడదని, సామాజిక మాధ్యమాలలో వెలువడే ప్రకటనలను సైతం అస్సలు నమ్మవద్దని సూచించారు. సెబి, ఆర్ బిఐ వద్ద నమోదు కాని ట్రేడింగ్ యాప్ లను నమ్మి అందులో డబ్బులు పెట్టకూడదని, ఏదైనా అనుమానాస్పద పరిస్థితిలు కనిపించినప్పుడు 1930 లేదా https://www.cybercrime.gov.in లింకు ద్వారా సందర్శించాలని, నిర్మోమాటంగా ఫిర్యాదు చేయాలని డిసిపి వివరించారు.

# పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరించాలి



**యాలాల సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మండల కేంద్రంలో పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ వెంకటస్వామి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యు. బుగ్గప్ప, కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ యాలాల మండలంలో వివిధ గ్రామాలలో గత రెండు నెలల నుండి ధరణి,భూభారతి పెండింగ్‌లో భూ సమస్యలు గత 3 నెలల నుండి 350 ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఇప్పటివరకు భూసమస్యల మీద దృష్టి సారించకుండా యాలాల తాహసిల్దార్,డిప్యూటి తాహసిల్దార్ భూసమస్యల పై నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాలాల మండలంలో బ్యాక్లాగ్ మోటేషన్,బ్యాక్ లాగ్ , విరాసత్ నేమ్ అఫ్ ద కరెక్షన్,కళ్యాణలక్ష్మి,ఫ్యామిలీ మెంబర్,నివాస ధృవీకరణ పత్రం వివిధ సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా భూ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. యాలాల్ డిప్యూటీ తాహసిల్దార్ సమయపాలన పాటించుకున్న పర్వాలేదు కానీ కింది స్థాయి ఉద్యోగులు ఏమాత్రం ఆలస్యమైన యాలాల తాహసిల్దారు ఉద్యోగులకు ఆబ్సెంట్ వేయడం జరుగుతోంది. పేరుకు మాత్రమే తహసీల్దార్ వెంకటస్వామి, డిప్యూటీ తాహసిల్దార్ కిరణ్ కుమార్ అనుకుంటేనే ఫైలు ముందుకు సాగుతుందన్నారు. యాలాల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కి సిబ్బందికి మధ్య సమన్వయం లేకపోవడం వల్ల భూసమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉంటున్నాయి.మండలంలోని వివిధ గ్రామాలలో గిర్దవార్ లు గ్రామానికి వెళ్లి పంచనామ చేసినప్పటికి డిప్యూటీ తాహసిల్దార్ మళ్లీ ఫైల్ తీసుకొని పంచనామ చేసుకోవడం జరుగుతుంది.ఈ రకంగా యాలాల మండలంలోని పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ యాలాల తాహసిల్దార్ కార్యాలయన్నీ విసిట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.రాములు, శ్రీనివాస్,పల్లె శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో దుర్గామాత అన్నప్రసాద వితరణ

- దసరా నవరాత్రుల సందర్భంగా ఘనంగా కార్యక్రమం
- సునీత ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఘట్కేసర్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** దసరా నవరాత్రుల సందర్భంగా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మునిసిపల్ పరిధిలోని బాలాజీ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం దుర్గామాత అమ్మవారి సమక్షంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సునీత ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వెంకట్ రెడ్డి, సారా మురళి గౌడ్, స్వాములు, సురేష్, విజయ్, నరేష్, రాం బాబు, రమేష్, అనిల్ తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహంతో పాటు అన్నప్రసాదం స్వీకరించారు.

# ప్రాచీన భారత దేశ ఆత్మ ఆయుర్వేదం

**బిజెపి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



ఘట్కేసర్, సెప్టెంబర్, 24 (జనం సాక్షి): ప్రాచీన భారత దేశ చరిత్ర మూలాల్లో గొప్ప విజ్ఞానం ఇమిడి ఉంటుందని అందులో ఆయుర్వేదం కూడా ఒకటి అని ఆ యొక్క ప్రాచీన వైద్యానికి ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం వచ్చిందని పేర్కొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. మంగళ వారం 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద వైద్య ప్రారంభించారు. ప్రజలంధరూ ఈ యొక్క వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# రాజీవ్ గృహకల్పలో దుర్గామాత ప్రత్యేక పూజలు

- దసరా నవరాత్రుల సందర్భంగా ఘనంగా కార్యక్రమం
- మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు



**ఘట్కేసర్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** దసరా నవరాత్రుల సందర్భంగా మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో 18వ సంవత్సరంగా శ్రీ కనకదుర్గ మాత అమ్మవారి ప్రత్యేక పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ, గత 18 సంవత్సరాలుగా ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రులను నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. మొదటి రోజు బాలా త్రిపుర సుందరిగా కొలువైన జగజ్జనని దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ యూత్ కమిటీ సభ్యులు, దుర్గామాత దీక్షపరులైన స్వాములు, భక్తులు, మహిళలు, కాలనీ వాసులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సహకారం



**కేశంపేట్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహ ఏర్పాటు కోసం కొండారెడ్డిపల్లి గ్రామ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ తన వంతు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. 5,116 రూపాయలను మండల రజక సంఘం సభ్యులకు అందించారు. రజక సంఘం సభ్యులు ప్రేమ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచుకోట దశరత్, చాకలి యాదయ్య ,చాకలి నర్సింహా ,చాకలి రవి ,చాకలి సాయిలు ,చాకలి రాజు ,చాకలి శ్రీను ,చాకలి సత్యం ,చాకలి మల్లేష్ ,చాకలి వేణు, చాకలి రమేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గొల్లపల్లి దశరథ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ బిజెపి యువ నాయకుడు పాలాది శ్రీనివాస్ దశరథ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో విటల్ గౌడ్, తట్టేపల్లి నరసింహ , పుట్నాల శ్రీను, యాదగిరి, ప్యారసాని శివ, సాయి, కొండి కృష్ణయ్య, గొల్లపల్లి చెన్నయ్య, గొల్లపల్లి నరసింహ, పెరుమాళ్ళ సతీష్ ఉన్నారు.

## మీర్పేట్‌లో చిన్నారుల వాక్సినేషన్

### పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**నాచారం (జనంసాక్షి):** మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలోని వార్డు కార్యాలయంలో చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన వాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ (టీకాలువేయడం) అనేది మీ బిడ్డను ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడానికి చాలా అవసరమని, ఈ టీకాలు వారి శరీరానికి, వ్యాధులతో పోరాడటానికి శిక్షణ ఇస్తాయి, తద్వారా వారు ఆ వ్యాధులకు గురికాకముందే రోగనిరోధక శక్తిని అభివృద్ధి చేస్తాయని, వ్యాక్సినేషన్ షెడ్యూల్‌ను అనుసరించడం ద్వారా, పిల్లలు ముఖ్యమైన వ్యాధుల నుండి రక్షించబడతారని తెలిపారు. టీకాలు బీసీజీ, పోలియో, మీజిల్స్, గవదబిళ్లలు, రుబెల్లా, డిఫ్తీరియా, టెటానస్, పెర్టుసిస్ (కోరింత దగ్గు), హెపటైటిస్ బి, హిబ్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి పిల్లలను రక్షిస్తాయని అన్నారు. వాక్సినేషన్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగుబాయి, సిబ్బందితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# దూరదర్శన్ జిల్లా రిపోర్టర్ పటేల్ నరేందర్‌కి సన్మానం

- సన్మానించిన తాండూరు మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి
- స్వచ్ఛత హే సేవ ప్రోగ్రాం ప్రోత్సాహం నేపథ్యంలో

**తాండూరు సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దూరదర్శన్ జిల్లా రిపోర్టర్ పటేల్ నరేందర్ కి తాండూర్ మున్సిపల్ కమీషనర్ బి. యాదగిరి, చిరు సన్మానం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలను ప్రతి మున్సిపాలిటీలలో ప్రతి సంవత్సరం ఆహ్వాన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొంది ఇందులో భాగంగా బుధవారం తాండూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని 24, ఒకటవ వార్డులో స్వచ్ఛతా హే సేవ కార్యక్రమం పై ప్రజలకు ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయాలని అలాగే ప్రతిజ్ఞ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను వెన్నంటు ఉంటూ కార్యక్రమాలను ప్రోత్సహించేస్తూ కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రసార భారతిలో తాండూర్ మున్సిపల్ కార్యక్రమాలను ప్రసారం చేయిస్తున్న వికారాబాద్ జిల్లా రిపోర్టర్ నరేందర్ ను తాండూర్ మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి, సన్మానం చేశారు.



ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, డిఈ ఉదయ్ కుమార్, ఇంచార్జి శానిటేషన్ అధికారులు ఎం. వెంకటయ్య, ఉమేష్ కుమార్, ఈఈ ప్రదీక్ష, స్వచ్ఛతాహి సేవ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, జవాన్లు శ్రీనివాస్,బాలు,రవి నాయక్, అశోక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గొల్లపల్లి దశరథ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ దశరథ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## నవరాత్రి ఉత్సవాలకు 45వేల విరాళం

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు సెప్టెంబర్ 24(జనంసాక్షి):** పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో కొలువుదీరిన అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు .ఇందులో భాగంగానే బుధవారం నవరాత్రి ఉత్సవాల కోసం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ రూ.45వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై నిరంతరం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అమ్మవారి కరుణా కటాక్షాలు నిండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు ప్రభాకర్ తులసి రామ్ అంజయ్య నర్సింలు శ్రీనివాస్ గోపాల్ వీరేశం గోవింద్ రమేష్ జలీల్ రవీందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాల వేలం


**మల్కాజిగిరి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన (4)వాహనాలను ఈనెల 25న గురువారం ఉదయం 11 గంటలకు మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో (4)ద్విచక్ర వాహనాలు వేలం పాట జరుగుతుందని ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొనగలరు.వేలం పాటలో పాల్గొనే వారు రెండు వేల రూపాయల డిపాజిట్ తో పాటు గుర్తింపు కార్డు తీసుకొని నేరుగా శివపురి కాలనీ, ఆనందబాగ్ లోని అబ్కారి స్టేషన్ లో సంప్రదించాలి.మరిన్ని వివరాలకు అబ్కారి సీఐ చంద్రశేఖర్ 8712658737 లేదా ఎస్ ఐ లు 9533551949,8074025752 నెంబర్లలో సంపాదించి పూర్తి సమాచారాన్ని పొందవచ్చునీ సూచించారు.

## తహసీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**కేశంపేట, సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మండల తహసీల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన టి. రాజేందర్ రెడ్డి ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో నెలకొని ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ , కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రాణి, నాయకులు భాస్కర్ గౌడ్, కోడూరు రాములు, సుదర్శన్ , ఇబ్రహీం, రమేష్, నర్సింహులు, అంజయ్య, అనసూయమ్మ, తుమ్మల గోపాల్, సుందరయ్య, లక్ష్మయ్య, రాజు, నరసింహారెడ్డి, ప్రకాష్ గౌడ్, కిషన్ నాయక్, సమీర్ పటేల్, అంజయ్య, పాండు, జంగయ్య, శ్రీధర్, లింగం యాదవ్, నరసింహ, ఆంజనేయులు , బాలరాజ్, బాలాజీ పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం



**కేశంపేట , సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ శివాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా మూలవిరాట్ అయిన అమ్మవారు మూడవ రోజు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారిని రంగు రంగుల పూలతో అలంకరించారు. అనంతరం భక్తులకు ప్రసాద చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం

- కందుకూరు సీఐ సీతారాం

**మహేశ్వరం,సెప్టెంబర్ 24(జనంసాక్షి):** ఒక సీసీ కెమెరా వంద మందితో సమానమన్ని కందుకూరు సీఐ సీతారాం అన్నారు.బుధవారం కందుకూరు మండలం మాలగూడూరు గ్రామంలో చిలుకల ఆంజనేయులు,బండి సత్తయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను సీఐ సీతారాం ప్రారంభించారు.అనంతరం సీఐ సీతారాం నేర నియంత్రణ, సైబర్ క్రైమ్ పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

- కురుమిద్ద గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి
- జీపీ సిబ్బందికి దసరా కానుక పంపిణీ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని కురుమిద్ద గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ కానుకగా గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి తమ సొంత ఖర్చులతో ఒక్కొక్కరికి నూతన వస్త్రాల కొరకు రూ.1500 చొప్పున మొత్తం పది మందికి రూ.15 వేల రూపాయలను బందె కిషన్ రెడ్డి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బందె మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బందె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... విధి నిర్వహణలో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని కొనియాడారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. గ్రామాల్లో బస్తీలు, వీధులు శుభ్రంగా ఉన్నాయంటే అందుకు కారణం కార్మికులేనని అన్నారు. రాత్రి అనగా పగలు అనగా కార్మికులు చేస్తున్న కృషి శ్లోఘనీయమన్నారు. కార్మికులు గ్రామాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్మికులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. అనంతరం ముందుగా ప్రజలందరికీ ఆయన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురుమిద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ మాట్లాడుతూ... దసరా పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు అండగా నిలవడం గొప్ప విషయం అన్నారు. గ్రామానికి బందె ప్రతాప్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు గొట్టే మల్లేశ్ యాదవ్, జంగిలి రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం ప్రోగ్రాంలో ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్



**మర్పల్లి సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** గర్భిణీ, పిల్లలు, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీఓ శ్రీనివాస్ అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీ 2లో గౌతమి అధ్యక్షతన మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శి లక్ష్మి కాంత్ లు మాట్లాడుతూ పౌష్టిక ఆహారంతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటారని బాలింతలు, చంటి పిల్లల తల్లులు తప్పనిసరిగా అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే అదనపు ఆహారం తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నాచారం (జనంసాక్షి):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కామన్ వద్ద 78 లక్షల రూపాయలతో జరుగుతున్న ఆర్‌సిసి బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఎ. ఈ శ్రవంతి, స్థానిక నాయకులు కటర్ల భాస్కర్, పైళ్ల ప్రవీణ్, సంతోష్ యాదవ్, రంగారెడ్డి, మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, శ్రీమన్నారాయణ, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మర్పల్లి సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గంగారం చంద్రయ్య అనారోగ్యానికి గురై బుధవారం మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి 5 వేలు, పిఎసిఎస్ డైరెక్టర్ యాదయ్య 5 వేలు మొత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ రెడ్డి, అలీమ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- మండల ఆరోగ్య వైద్య అధికారి అన్నపూర్ణ



**మొయినాబాద్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** కురుస్తున్న వర్షాల కారణం గా ప్రజలు ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఆరోగ్య వైద్యధికారి అన్నపూర్ణ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడు తూ.. రేపు మండల ఆరోగ్య వైద్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 17వ తేదీన ప్రారంభమైన వైద్య క్యాంప్ అక్టోబర్ 2వ తేదీన ముగుస్తుంద న్నారు. శుక్రవారం నిర్వహించే ఈ క్యాంప్‌లో అన్ని రోగాలకు సంబంధించిన వైద్య పరీక్షలు, స్కానింగ్ నిర్వహించడం జరుగుతుంద న్నారు.ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత పౌష్టిహారం పరిశుభ్రతను పాటించాలని ఆమె తెలిపారు. గ్రామాలలోని ప్రజలు స్వస్తివారి స్వశక్తి పరివార్ అభియాన్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన యువకుడు

**పెద్దేముల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** గర్భిణీ స్త్రీ కి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఓ యువకుడు ప్రాణదాతగా నిలిచాడు.ఈ సంఘటన బుధవారం తాండూరు మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన గర్భిణీ స్త్రీ సవిత డెలివరీ కోసం తాండూర్ మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి వచ్చింది. ఆమెకు అత్యవసరంగా బి –నెగిటివ్ రక్తం అవసరం పడింది.అత్యవసర పరిస్థితిలో గర్భిణీ స్త్రీ ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తన స్నేహితుల ద్వారా తెలుసుకున్న పెద్దేముల్ మండలం బుద్ధారం గ్రామానికి చెందిన అశోక్ అనే యువకుడు వెంటనే స్పందించి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.రక్తదానం చేసిన యువకుడిని "శభాష్ అశోక్" అంటూ గ్రామస్తులు ,వైద్య సిబ్బంది ,తోటి స్నేహితులు అభినందించారు. మరోవైపు గర్భిణీ స్త్రీకుటుంబ సభ్యులకు కూడా అశోక్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## పండుగ సీజన్ కోసం బాష్ క్రిస్ప్‌మాక్స్ ఎయిర్ ఫ్రైయర్‌ల విడుదల

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** గృహోపకరణాలలో ప్రపంచ అగ్రగామి అయిన బి.ఎస్.హెచ్ హౌస్‌గెరాటే జి.ఎం.బి.హచ్ అనుబం ధ సంస్థ అయిన బి.ఎస్.హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పండుగ సీజన్ కోసం బాష్ క్రిస్ప్ మాక్స్ ఎయిర్ ఫ్రైయర్‌లను ప్రారంభిస్తూ ఎయిర్ ఫ్రైయర్ విభాగంలోకి తన ప్రవేశాన్ని ప్రకటించిన ట్లు బి.ఎస్.హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ఎండీ, సీఈ ఓ సైఫ్ ఖాన్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడు తూ.. సీరీ 2(4 లీ), సీరీ 6(7.2లీ) వేరియంట్లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. జర్మన్ ఇంజ నీరింగ్ నైపుణ్యాన్ని భారతదేశ ఆహార సంస్కృతిపై లోతైన అవగాహనతో కలిపి బాష్ క్రిస్ప్‌మాక్స్ ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. క్రిస్ప్‌మాక్స్ అనేది కేవలం ఎయిర్ ఫ్రైయరే కాదని, ఇది ఒక మల్టీ ఫంక్షనల్ కిచెన్ పవర్ హౌస్ అన్నారు. ఇది ఎయిర్ ఫ్రై, బేక్, రోస్ట్, బ్రాయిల్, గ్రిల్, బేకన్‌తో సహా ఆరు ప్రీసెట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సంపూర్ణ ఆరోగ్యం

- మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి



**తాండూరు సెప్టెంబర్ 24(జనంసాక్షి):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి అన్నారు.స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా బుధవారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని 1,24 వార్డ్ ల లో పరిశుభ్రత కార్యక్రమంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి యాదగిరి మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ముందుగా ప్రతి ఇంటి నుండి పరిశుభ్రత పాటిస్తే పరిశుభ్రమైనపట్టంగా మార్చడానికి అవకాశం ఉంటుందని ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలని ప్రజలకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు.అనంతరం మున్సిపల్ కార్మికులకు సన్మానించారు. కాలనీలో ప్రజలకు కార్యక్రమాన్ని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మణిపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్, వెంకటయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, టీఎంసీ రాజేంద్రప్రసాద్, ఆఫీసర్ శ్రీనివాస్, జవాన్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీలో దాదాపు 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులు, సంజయ్పురి కాలనీలో 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతులు కల్పన లో రాజీ పడకుండా పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, సాజిద్, బండా మహేందర్, మహమూద్, విగ్నేష్,బసవేశ్వర్, తెరాల శ్రీనివాస్, వీరాచారి, మహేందర్ ,నాగరాజు గౌడ్, నరసింహ గౌడ్, అప్పల శ్రీను, రాము,పాల్గొన్నారు.



## శ్రీ వైష్ణవి దుర్గాదేవి అమ్మవారి ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని సీసాల బస్తీలో కొలుకుల లక్ష్మీదేవి సత్యనారాయణ ల చేత నిర్మించబడిన శ్రీ వైష్ణవి దుర్గాదేవి అమ్మవారి ముఖద్వారాన్ని బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ముఖద్వారాన్ని నిర్మించిన లక్ష్మి సత్య నారాయణ దంపతులను అభినందించారు. హిందువులు అత్యంత భక్తిశ్ర ద్ధలతో పూజలు నిర్వహించే నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ముఖద్వారాన్ని ప్రారం భించడం తాను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. భగవంతుని పూజించడం వలన మానసిక ప్రశాంతత తో పాటు, క్రమశిక్షణ అలబడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొలుకుల జైహింద్, రాఘవేందర్. సత్య రాజు. కొండల్. నాయకులు. రుద్ర అశోక్. వేణు యాదవ్ . కొలుకుల సాయి నరసింహ కొలుకుల కార్తీక్ .విట్టల్ ముదిరాజ్. సాయిలు యాదవ్ .లక్ష్మణ్. మహమూద్. హాజీ. అభిరామ్ గౌడ్. ఆంజనే యులు భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఇంలెట్ ఫ్లో అనుసరించి అవుట్ లెట్ పైప్ లైన్ ఏర్పాటు చెయ్యాలి

- కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** నగరంలో కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ పాత జాతీయ రోడ్డు మార్గం లో కుంగిన భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మాన్ హోల్ మరమ్మతులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు పడినప్పుడల్లా ఈ మార్గం లోనే భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మాన్ హోల్ కుంగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువన ఉన్న వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డి నుంచి వచ్చే భూగర్భ డ్రైనేజ్ ఈ మార్గం గుండానే వస్తున్నాడంతో వర్షాలు పడినప్పుడల్లా సరిపడా పైప్ లైన్ లేనందువల్ల ట్రంక్ లైన్ మాన్ హోల్స్ ధ్వంసం అవ్వడం జరుగుతుందని వారు అన్నారు. దీనివలన హయత్ నగర్ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కూడా ఇట్టి భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మాన్ హోల్ పరిశీలించారని వారు పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా ఇంలెట్ ఫ్లోకు అనుగుణంగా ట్రంక్ లైన్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని, వీలైనంత త్వరగా ఇట్టి ట్రంక్ లైన్ మాన్ హోల్ మరమ్మతులు జరిపించాలని వారు అన్నారు. నిత్యం ఈ మార్గం లోనే వేలాది వాహనాలు వెళ్లేవని ఇపుడు ట్రంక్ లైన్ మరమ్మత్తుల వల్ల రోడ్ మూసి వేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో జ్ఞానసరస్వతి మాత



**యాచారం, సెప్టెంబర్24, (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో జ్ఞాన సరస్వతి ఆలయం లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిలా దర్శనం ఇచ్చారు. విశేష కార్యక్రమంలో నంది నాథ క్షేత్రం, చుట్టుపక్కన గ్రామాలు, హైదరాబాద్, నల్గొండ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 200 మంది మాతృమూర్తులతో సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, అన్న పూజ, కుంకుమార్చణ కార్యక్రమం తో పాటు అమ్మవారి అఖండ హారతి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సదా వెంకట్ రెడ్డి , రాఘవేంద్ర శార్మ, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి , అంజయ్యగుప్త, వ్యాన్నవాడ శివ కుమార్ రెడ్డి, రుద్రమ, అనిత, రజిత, వీణా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంటారం తహసీల్దార్ కార్యాలయం ముందు దళిత రైతులతో సిపిఎం ధర్నా

- అగ్రవర్ణాల నుండి భూమిని కాపాడి దళితులకు న్యాయం చేయండి



**మోమిన్ పేట సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** బంటారం మండలం బోపునరం గ్రామంలోనీ సర్వే నంబర్ 69లో గల ప్రభుత్వ భూమూలలో మైనింగ్, బీడు భూములకు రైతు బందు ఆపాలి. భూస్వాముల అధీనంలో ఉన్న ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి. బంటారం మండల ఆఫీస్ ముందు ధర్నా చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ బోపునరం గ్రామంలో సర్వే నంబర్ 69లో గల 187 ఎకరాల భూమిలో పేదలకు పట్టాలు ఇచ్చారు. గత 60 ఏండ్ల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం 1958లో ప్రభుత్వం భూపంపిణీ చేశారు. అప్పటి నుండి దళితులు, ఇతరులు సాగులో ఉండి పంటలు పండించుకుం టున్నారు. దళిత కులానికి చెందిన ఎన్ బాలప్ప కు కూడా 5ఎకరాలు ప్రభుత్వ భూమి పంపిణీ చేసినారు. అప్పటినుండి దళితులు సాగులో ఉన్నా రు. అయితే అదే గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులు దళితుల భూమి 2ఎకరాలు అక్రమంగా పట్టా చేసుకొని, పైగా నవాజ్ రెడ్డి బక్కరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ రెడ్డి వాళ్ళ కుటుంబ సభ్యులు లక్ష్మారెడ్డి, ప్రదీప్ రెడ్డిలు పక్కా పొలాల వద్ద ఒంటరిగా ఉన్న దళిత మహిళల పట్ల అసభ్యం గా వ్యవహరిస్తూ దళితులపై దాడులకు పాల్పడుతూ ఇబ్బందులు పెడుతు న్నరూ. వీళ్ళపై చర్యలు తీసుకోవాలనీ పిర్యాదులు చేసిన పోలీస్ అధికారులు చర్యలు తీసుకోలేదు. దళితులకు కేటాయించిన భూములలోకి గ్రామ పెత్తం దారులు అక్రమంగా ప్రవేశించి దొంగ పట్టాలు చేసుకుని ఖాళీ గా ఉన్న భూములకు రైతుబంధు, బ్యాంకు లోన్లు తీసుకుంటున్నరూ, వారిపై ప్రభు త్వం చట్టపరమైన చర్యలు తీసుకొని తిరిగి దళితుల భూమి దళితులకు ఇవ్వాలని, అనేకసార్లు బంటారం మండల అధికారులకు, జిల్లా అధికారు లకు ఫిర్యాదు చేసిన ఇప్పటికీ సమస్య పరిష్కారం చేయలేదు. అందుకే నేడు రైతుల ధర్నా చేయడం జరిగింది. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్న, దళితుల సమస్య ఎక్కడ వేసిన గోంగడి అక్కడే ఉంది. ఇప్పుడు ఉన్న మం డల అధికారులు, జిల్లా కలెక్టర్ బోపునరం సర్వే నంబర్ 69లో గల దళి తుల భూములను, మైనింగ్ భూములను సందర్శించి దళితుల భూములు దళితులకు ఇవ్వాలి. మిగులు ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నా ము లేనిచో మండల, జిల్లా కార్యాలయం ముందు రైతులతో రైతు సంఘం , సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు బాలప్ప కుటుంబ సభ్యులు పెంటప్ప ఆనందం విజయ్ కుమార్ ప్రవీణ్ కుమార్ అశోక్ కుమార్ అజయ్ నర్సింలు సత్యాయా రాములు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ నర్సింలు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## సిరి ఫ్యూచర్ కిడ్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**నాచారం సెప్టెంబర్ 24(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం సిరి ఫ్యూచర్ కిడ్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ రాజమణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు రంగురంగుల పూలను సమకూర్చి బతుకమ్మను పేర్చి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు బతుకమ్మను స్కూల్లో ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ ఆటలు ఆడారు, ఈ కార్యక్రమంలో సిరి ఫ్యూచర్ కిడ్ రెస్పాండెంట్ రాజమణి మరియు పాఠశాల బృందం ఒక్కొక్క పువ్వు తో అత్యంత అందంగా బతుకమ్మను తయారు చేయడం జరిగింది. తెలంగాణ సాంస్కృతి కి నిలువుటద్దంగా బతుకమ్మ పండుగను నిర్వహిం చారు, విద్యార్థినిలు ఉపాధ్యాయురాలు రంగురంగుల సాంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి బతుకమ్మ పండుగను కన్నుల విందుగా జరపడం జరిగింది. మనం దేవుడిని కొలవడానికి పూలను వాడుతాం అలాంటిది ఆ పూలనే కొలిచే పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాజమణి కృష్ణారెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు సిరి ఫ్యూచర్ కిడ్ స్కూల్ యాజమాన్యం తరపున అందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## దసరాకు ఊరెళితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

- దసరా సెలవులలో మీ పిల్లలకు వాహనాలు ఇవ్వకండి
- వాగులు వంకలు నిండి ఉన్నాయి జాగ్రత్త పాటించండి
- దసరాకు ఊరెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- కోట్ పల్లి ఎస్ఐ శైలజ



**కోట్ పల్లి సెప్టెంబర్ 24(జనంసాక్షి):** పండుగ సెలవులలో ఊరికి వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ సూచించిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ శైలజ పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేఖరితో మాట్లాడుతూ.... దసరా సెలవులను పురస్కరించుకొని గ్రామస్తులు చాలావరకు వేరే ఊరికి వెళుతుంటారు, ఆ సమయంలో తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ప్రజలు జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచించారు. నగలు, డబ్బులు, ఇంట్లో పెట్టకుండా బ్యాంకుల్లో భద్రపరచుకో వాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. పండుగ సందర్భంగా గొర్రెలు, మేకలు, దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయి. పెంపకదారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. దసరా సెలవుల్లో మీ పిల్లలు చెరువులు, కుం టలు, వాగుల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని తెలియజేశారు .

## ప్రమాదకరంగా చిలుకూరు పెద్ద చెరువు

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**మొయినాబాద్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** ఇటీవల రిసిన భారీ వర్షాలతో చిలుకూరు పెద్ద చెరువు నిండి రోడ్డుపై అలుగు పారుతూ పక్కనే ఉన్న స్థాని కుల ఇళ్లలోకి, పంట పొలాల్లోకి భారీగా నీరు చేరాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు పెద్ద చెరువు నిండి రోడ్డు పై ప్రమాదకరంగా అలుగు పారు తుండడంతో ఇటీవల అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అధికారులు అక్క డికి చేరుకొని పెద్ద చెరువును, కుంటలను పరిశీలిం చారు. ఇబ్బంది కలగకుండా సమస్య పరిష్కరించాలని స్థానిక అధికారు లకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారని స్థానికులు తెలిపారు. ఇప్పటికీ ప్రమాదకరంగా అలుగు పారుతూ.. స్థానికులు, వాహనదారులు. ప్రయాణికులు అటు ఇటు రాకపోకలకు తీవ్ర ఇబ్బం దిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. అధికారు లు వెంటనే అలుగు రోడ్డుపై పారకుండా పైప్ లైన్ వేసి గండిపేట చెరువులోకి వెళ్లేటట్టు చూడాలని కోరుతున్నారు.

# చంద్రశేఖర్ కవిత్వం సమాజానికి మార్గదర్శకత్వం

- కీర్తి పురస్కార్ అవార్డు గ్రహీత కవిచంద్రశేఖర్‌కి ఘన సన్మానం



**తాండూరు సెప్టెంబర్ 24(జనంసాక్షి):** చంద్రశేఖర్ కవిత్వం సమాజానికి మార్గదర్శకత్వమని పలువురు కవులు నేతలు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో కీర్తి పురస్కారం అందుకున్న సందర్భంగా తాండూరు ప్రముఖ కవి కోటం చంద్రశేఖర్ ను తాండూరు కవయిత్రి మొల్ల కళావేదిక, శ్రీ రామకృష్ణ సేవా సమితి, మొలక లయన్స్ క్లబ్ తాండూరు క్లబ్, సాహిత్య ప్రియులు తెలుగు భాష ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాజుల బస్వరాజ్, తాండూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి శ్రీ రామకృష్ణ సేవ సమితి అధ్యక్షులు బాలకృష్ణ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ కవిత్వం సమాజానికి ఆత్మీయతను, మార్గదర్శకత్వాన్నిఅందిస్తుందని, ఆయన కీర్తి పురస్కారం తాండూరు సాహిత్య వర్గాలకు గర్వకారణమని పేర్కొన్నారు. కవులు దేశభక్తిపై కవిత్వం ఉండాలని పేర్కొన్నారు కార్యక్రమంలో కవయిత్రి కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు వెంకట్, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బాలకృష్ణ,తాండూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు శరణప్ప,మణిపూసల రూపకర్త వడిచర్ల సత్యం,యూసుఫ్ ,సతీష్ ,మాణిక్ రావు,వెంకట్, వంశరాజ్, విజయ్ కుమార్,సాయి రెడ్డి,రాములు,పవురు సాహితీ అభిమానులు, సాంస్కృతిక వేత్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చే వరకు ఉచిత కంటి వైద్య శిబిరాలు

- కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎల్,ఎన్,ఆర్, యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు లోంక నర్సిములు



**పెద్దేముల్ సెప్టెంబర్ 24(జనంసాక్షి):** ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చే వరకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎల్,ఎన్,ఆర్, యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు లోంక నర్సిములు తెలిపారు. బుధవారం పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో గ్రామంలోని 150మందికి సాధారణ కంటి పరీక్షలు,అలాగే 30మందికి ఆపరేషన్ అవసరమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా లొంక నర్సింములు మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత ప్రజల కంటి సంబంధిత సమస్యలను పరిష్కరించడానికే గ్రామ గ్రామాన ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని, అందులో సుమారు 30 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు రిఫర్ చేశారని తెలిపారు. ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న 30 మందిని బస్సులో ఉచితంగా హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించి తిరిగి గ్రామానికి తీసుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సిబ్బంది హేమావతి, హర్షిణి , ఇతర సిబ్బంది విజయ్ ఓజేష్వి,హరిప్రిత్ సోనమ్, స్థానిక నాయకులు లొంక రాములు, లొంక వెంకటేష్, సీనియర్ పాత్రికేయులు రాంచందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సింహులు, సంగమేశ్వర్, విజయ్ కాంత్,డీలర్ శ్రీను,శేఖర్, వెంకట్, ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు విజయ్ కాంత్, సచిన్ , బంటి,బలరాం, అజయ్, నరేష్, రాము, ప్రవీణ్, రమేష్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే మానసిక ప్రశాంత

**మొయినాబాద్ సెప్టెంబర్ 24(జనంసాక్షి):** దేవాలయాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే మానవుడి మనుగడకు మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల ఎంపిటీసీల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు, రెడ్డిపల్లి మాజీ ఎంపిటీసీ మోర శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ వినిత కరుణాకర్ గౌడ్ లు అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం మైసమ్మ నాగులమ్మ దేవాలయాలను నూతనంగా నిర్మింపజేస్తున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయంను గ్రామస్తులతో కలిసి వారు పరిశీలించి మాట్లాడుతూ..గ్రామస్తుల సహకారం ఎంతో ఉందన్నారు. దేవాలయం నిర్మాణానికి స్థలాన్ని గ్రామానికి చెందిన భూదాతలు బసగళ కంసమ్మ సత్తయ్యగౌడ్ కుటుంబం వారి పట్టా పోలం రెండు గుంటల భూమిని దేవాలయాన్ని నిర్మించాడానికి ఇవ్వడంతో వారిని అభినందించారు. అదే విధంగా దేవాలయాల నిర్మాణానికి దాతలు శేరి సత్యనారాయణ 8 లక్షలు, మోర శ్రీనివాస్ 2.80 లక్షలు, కుండే గండయ్య, కుండే బీరయ్య కుటుంబం రెండు లక్షలు, మామిడి శ్రీనివాస్ రెడ్డి లక్ష రూపాయలు, హేమంత్ లక్షరూపాయలతో పాటు గ్రామంలోని భక్తులు దాతలుగా నిలవడం అభినందనీయమన్నారు. గ్రామంలో దేవాలయాల నిర్మాణానికి అందరి కృషి సహకారం ఎంతో అవసరమన్నారు. దేవాలయాల నిర్మాణంతో భక్తులకు మనశాంతి, ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, రాంచంద్రయ్య, పాండురంగా రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, హరికృష్ణరెడ్డి, భిక్షపతి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నయా ఈద్గాకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో ఉన్న నయా ఈద్గా (ముస్లిం శ్మశాన వాటిక) అభివృద్ధి లో భాగంగా పార్కింగ్ స్థలం కేటాయించాలని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి.కాలేషా కోరారు. చెన్నాపురం దేవేందర్ నగర్‌లో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు, గత 14 ఏళ్లుగా ఈద్గా అభివృద్ధి నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బోరుబావి, ఫెన్సింగ్, నీటి సౌకర్యం, పార్కింగ్ వంటి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ముబషీర్ (అబ్బు) ను నయా ఈద్గా ఇంచార్జ్‌గా, ఎస్. సయ్యద్, మహ్మద్ మోయినుద్దీన్‌లను సహాయకులుగా నియమిస్తూ కమిటీ తీర్మానించింది. అవినీతి ఆరోపణలతో అక్తార్, మౌలానలను కమిటీ నుండి తొలగించడం జరిగిందన్నారు. మిలాద్ ఉన్ నబీ ప్రదర్శనను శాంతియుతంగా నిర్వహించేం దుకు సహకరించిన పోలీసు అధికారులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడే మెగా శ్రమ దానం



**యాచారం,సెప్టెంబర్ 24, (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించినట్లు కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. కార్యదర్శి ప్రకటన తెలుపుతూ.. నంది వనపర్తి జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మెగా శ్రమదానం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వ హించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల వారు, యువజన సంఘాల వారు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అమ్మా దుర్గమ్మ చల్లగా చూడమ్మా అందరినీ

- పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేషం



**పెద్దేముల్ సెప్టెంబర్ 24(జనంసాక్షి):** దుర్గామ్మ చల్లగా చూడమ్మా పెద్దేముల్‌లో దుర్గామాత కు ప్రత్యేక పూజలు చేసి,పెద్దేముల్ మండల ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేషం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గంగయ్య మఠం దగ్గర ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరి మల్లేషం మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలు సంమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖ:సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. ఆయా గ్రామాల ప్రజలు దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రులు ప్రత్యేక పూజలను చేసి మొక్కులు చెల్లించుకోవడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో తింసాన్ పల్లి పగిద్యాల మాధవ రెడ్డి, అంబుల అశోక్, గోపాల్ పూర్ బోయిని శివ కుమార్. చిన్నారులు, పాల్గొన్నారు.

## 17 లక్షలతో వాకింగ్ ట్రాక్ పనుల పర్యవేక్షణ

- కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**నాచారం(జనంసాక్షి) :** హెచ్ఎంటి నగర్ చెరువు కట్టపై హెచ్ఎంటి నగర్ నుండి హైకోర్టు కాలనీ వరకు ఉన్న వాకింగ్ ట్రాక్ మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి స్థానిక వాకర్లకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, రూ.17 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ రోడ్డును పునరుద్ధరించే పనులు చేపట్టబడినవి. గుంతలను పూడ్చి, మట్టిని వేసి రోడ్డును చదును చేసి వాకింగ్ చేసుకునే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయుచున్నారు. పనులను బుధవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి రెడ్డి, నర్సింగ్ రావు, కిరణ్, మక్బుల్, రామరాజు, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరికలు

**మర్పల్లి సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** పీఎం నరేంద్ర మోడీ సమర్థమైన నాయకత్వంలో అన్ని వర్గాలు మేలు చేకూరే విధంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచి పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న తీరుకు యావత్ ప్రపంచమే మెప్పు పొందే విధంగా చేస్తున్నందుకు గాను భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి గ్రామానికి చెందిన డప్పు నర్సింలు, పోచారం అనంతరం, మల్లయ్య తదితరులు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని చేరుకలు ఉంటాయని, ఎన్నికలు ఏవైనా గెలిచేది బిజెపి నే అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం గౌడ్ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల ఇన్చార్జి యాదవ్ రెడ్డి పాల్గొన్నారు.

## భవానిమాత మాల ధరించిన స్వాములను సన్మానించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 24(జనంసాక్షి):**బొంరాస్ పేట మండలం కుబ్యానాయక్ తాండలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భవాని మాత మాలధారణ ధరించారు. ప్రతి ఏటా నిష్ట నియమాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మూడవత్ రాము మాలధారణ ధరించిన వారిని శాలువాలతో సన్మానించారు.తండాకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 50,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన వ్యవసాయ అధికారి భూపతి జయశంకర్



**మోమిన్ పేట సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్ మోమిన్ పేట మండల కేంద్రంలోని గాయత్రి ఫర్టిలైజర్ షాపు రెన్యూవల్ కోసం లక్ష రూపాయలు డిమాండ్ చేయగా షాపు యజమాని సునీల్ 50,000 చెల్లిస్తు ఉండగా వలపనిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాం డిగా పట్టుకున్నారు. ఫర్టిలేజర్ షాప్ అనుమతుల కోసం రూ లక్ష డిమాండ్ వివరాలు వెల్లడించిన వికారాబాద్ ఏసిబి డిఎస్పి ఆనంద్ కుమార్.

## తుంకుంట మున్సిపాలిటీలో బతుకమ్మ సంబరాలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా బుధవారం రోజు తూంకుంట పురపాలక సంఘము ఆధ్వర్యం లో బతుకమ్మ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి,రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,పురపాలక సంఘ మహిళా సిబ్బంది, మెప్మా ఆర్ పిలు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తెలంగాణ కళా జాత బృందం, తదితరులు పాల్గొన్నారు.

## హలో జర్నలిస్టు - చలో కందుకూరు

- ఈనెల 26న జరిగే టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలను జయప్రదం చేద్దాం
- ఆమనగల్ బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్

**తలకొండపల్లి సెప్టెంబర్ 24(జనంసాక్షి):** విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని ఆమనగల్ బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు.ఆమనగల్ మండల కేంద్రంలో బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దరువుల శంకర్ మాట్లాడారు.ఈనెల 26న కందుకూరు మండల పరిధిలోని శుభం గార్డెన్ లో జరిగే టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3,వ మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల ఐక్యతను,శక్తిని ప్రభుత్వానికి తెలియజేసి మనకు దక్కాల్సిన హక్కులను సాధించుకుందామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు మస్న ఆనంద్ ,జిల్లా నాయకులు కోట్ల వెంకటేష్,బ్లాక్ గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నరసింహ్మ,సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుస్,నాయకులు చప్పిడి పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గించడంతో నిరుపేదలకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎంతో లాభం

- చేవెళ్ల ఎంపీ.కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబరు 24 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో నిరుపేదలకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని చేవెళ్ల ఎంపీ.కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆయా దుకాణాలను సందర్శించి జీఎస్టీ తగ్గింపు వివరాలను వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రపంచ దేశాలు ఊహించని విధంగా జీఎస్టీ తగ్గించి ప్రజలపై ఆర్థిక భారం తగ్గించారని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల మీద కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని పెను మార్పులు చేసిందన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబలకు మేలు జరుగుతుందన్నారు. వైద్య సామాగ్రి మీద కూడ జీఎస్టీ ఐదు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ఈ జీఎస్టీల కారణంగా సామాన్యుల ఆదాయంలో 20% ఆదా జరుగుతుం దని పేర్కొన్నారు. కేంద్రంలో 2014 సంవత్సరంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి పూరిగా దెబ్బతిన్నదని, అయితే 2017 సంవత్సరంలో జీఎస్టీ తీసుకురావడం వల్ల ఆర్థిక పరిస్థితి మేరుగు పరిచి 10వ స్థానంలో ఉన్న దేశాన్ని నాలుగో స్థానంలోకి ఆర్థికంగా తీసుకురావడంలో ప్రధాని నరేంద్రమోదీ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ ఆర్థిక ఆదాయం 7 లక్షల కోట్ల నుంచి 22 లక్షల కోట్లకు పెరిగిందని ఈ మేరుగైన స్థితిని గుర్తించి నాలుగు స్లాబ్లలో జీఎస్టీని 12%, 12%ఉన్న దాదాని 5% మార్చడం జరిగిం దన్నారు. దీనివల్ల రైతులకు, నిరుపేదలకు ఎంతో న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. టీవీలు, ద్విచక్ర వాహనాలతో పాటు సామాన్యులు కొనుగొలు చేసే ప్రతి వస్తువు మీద జీఎస్టీ భారం తగ్గుతుందని చెప్పారు. టీవీలు, ద్విచక్ర, కారు వాహనాలతో పాటు సామాన్యులు కొనుగొలు చేసే ప్రతి వస్తువు మీద జీఎస్టీ భారం తగ్గుతుందని చెప్పారు. ఆర్థిక వ్యవస్థలోను దేశం త్వరలోనే మూడవ స్థానానికి చేరుకుంటుందనా ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడా దుర్వినియోగం కాలేదన్నారు. జీఎస్టీ ఆలోచన గత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని దానిని బీజేపీ ప్రభుత్వం ధైర్యంతో అమలు చేసిందన్నారు. జీఎస్టీ భారం తగ్గడం వల్ల ప్రయోజనాల గురించి ప్రజలకు క్షేత్రస్థాయిలో పర్యటిం చి ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిస్తామన్నారు. జీఎస్టీ తగ్గుదలతో ఇంటి నిర్మాణ వస్తువుల ధరలు కూడా అం దుబాటులోకి వస్తాయన్నారు. ఇన్సూరెన్స్ లపై పూర్తిగా జీఎస్టీని ఎత్తివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గడంతో కొనుగోలు వ్యాపారాలు భాగా అభివృద్ధి చెందుతాయనని పేర్కొన్నారు. దేశంలో కుల మతల పేరుతో దేశాన్ని మ ఎక్కలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. దేశంలో జరగనున్న బీహర్ రాష్ట్ర ఎన్నికలకు జీఎస్టీకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇన్నాళ్లు దోచుకుని ఇప్పుడు జీఎస్టీ తగ్గించిందని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. భారత దేశం ప్రపంచ దేశాలకు విశ్వగురువుగా ఎదుగుతుందన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాములు, వాసుదేవ్ కన్నా, జిల్లా నాయకులు జి. వెంకట్ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సామ మాణ్యిరెడ్డి, మండల నాయకులు కృష్ణగౌడ్, కృష్ణా రెడ్డి, కృష్ణమోహన్, పత్తి సత్యనారాయణ, కుమ్మరి కృష్ణ, వెంకట్ ట్రామ్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## క్రేన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తి దుర్మరణం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్24 (జనంసాక్షి):** వేగంగా క్రేన్ నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తలకు గాయమై అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపిన ప్రకారం 24.09.2025 న మధ్యాహ్నం మృతుడి భార్య ఫిర్యాదు మేరకు తన భర్త చిట్టి బాబు (38), వృత్తి: కూలి అను అతను వారి తాండకు చెందిన ఆమె భర్త యొక్క స్నేహితులు అగు నేనవత్ శంకర్ ,శక్రు, పాత్లవత్ రాజు లతో కలిసి హొండా షైన్ బైక్ టిఎస్ 07జిబి4414 గల ధాని పై పాలమాకుల గ్రామ పరిధిలో గల స్ప్రింగ్ ల్యాండ్ దాబా వద్ద నుండి పాలమాకుల వైపు వెళ్తుండగా, ఆ సమయం లో శంకర్,శక్రు బైక్ నడుపుతు న్నాడు అని, మద్యలో రాజు, ఫిర్యాదురాలి భర్త అగు చిట్టి బాబు చివరగా కూర్చునట్లు తెలిసినది. అదే సమయములో శంషాబాద్ వైపు నుండి పాలమాకుల వైపు వస్తునటువంటి క్రేన్ బిఆర్.నెం. టిఎస్08 జెవి6853 గల ధాని డ్రైవరు తన యొక్క వాహనాన్ని స్పీడ్ గా నిర్లక్షంగా నడుపుకుంటు వచ్చి వారి బైక్ కి వెనక నుండి ఢీకొట్టడంతో, బైక్ పై నుండి ఫిర్యాదురాలి భర్త అగు చిట్టి బాబు రోడ్డు పై కింద పడడంతో తలకి బలమైన రక్త గాయం అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ మద్యలో కూర్చున్న రాజు కి కూడ తల కి, ఎడమ చేయి కి, కుడి కాలు కి, ముఖం భాగాన బలమైన రక్త గాయాలు అయ్యాయి.. చికిత్స నిమిత్తం రాజు ని శంషాబాద్ లోని అర్కాన్‌కి తరలించినట్లు తెలిసినది అని. ప్రస్తుతం అతను హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అట్టి ఆక్సిడెంట్ కు కారణం అయిన క్రేన్ డ్రైవరు తెలుసుకొనగ వినోద్ యాదవ్ గా తెలింది.ఈ విషయములో క్రేన్ డ్రైవరు ను వ్యక్తి పై చట్ట రీత్యా చర్య తీసుకోవాలని మృతుడి భార్య ఫిర్యాదుల పేర్కొంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అరిస్టాటిల్ పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం డే ఘనంగా నిర్వహణ




**మొయినాబాద్ సెప్టెంబర్24 (జనంసాక్షి):** అరిస్టాటిల్ పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం డేను కళాశాల ప్రాంగణంలో ఎంతో ఉత్సాహంగా మరియు దేశభక్తి భావంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు చైర్మన్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆయన తన ప్రసంగంలో, “జాతీయ సేవా పథకం అనేది ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, సమాజపట్ల బాధ్యతను కలిగించే ఉద్యమం. ఇది నాయకత్వం, క్రమశిక్షణ మరియు సహానుభూతిని నేర్పుతుంది, ఇవే ఒక బలమైన దేశాన్ని నిర్మించడానికి అవసరం,” అని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజసేవలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు.విద్యార్థిని లికిత జాతీయ సేవా పథకంలో పాల్గొన్న అనుభవాలను పంచుకుంటూ, జాతీయ సేవా పథకంవల్ల తాను పొందిన మార్పులు గురించి మాట్లాడింది. సమాజపట్ల బాధ్యత, నాయకత్వ లక్షణాలు తనలో ఎలా పెరిగాయో చక్కగా వివరించింది. విద్యార్థినులు శిరీష మరియు యశ్విని దేశభక్తి గీతాన్ని ఆలపించి, సభలోని అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీ ఎస్. మల్లా రెడ్డి మరియు శ్రీ టి. రమేష్ గారు కూడా ప్రసంగించారు. వారు జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులలో వచ్చే మార్పులను వివరించారు. “వాస్తవ జీవిత సమస్యలను ఎదుర్కొనడానికి జాతీయ సేవా పథకం మంచి వేదికగా నిలుస్తోంది. విద్యార్థులకు ఇది ఎంతో విలువైన అనుభవం,” అని మల్లా రెడ్డి గారు అన్నారు. ఈ వేడుకల్లో అన్ని విభాగాల విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా